# మిసెస్

అయ్యంశెట్టి శాయి




హోరున గాలి విదిలించి కొడుతోంది'

సముద్రంలో ఏదో 'గుండం' పడిందట. తీరప్రాంతాలన్నీ గాలివానగ్గురికావొచ్చావటాని చెప్పింది సారధి ట్రాన్సిస్టర్.

కాలేజీ హాస్టల్లో తన రూములో కిటికి కెదురుగ్గా కూచొని విసుగ్గా బయటకు చూస్తున్నాడు సారధి. ఆకాశమంతా బాగా మబ్బులు క్రమ్మకొచ్చి, అంతా చీకటిగా అయిపోయింది.

కొద్దిసేపట్లో కుంభవృష్టి కురిసేట్లు కనిపిస్తోంది.

'ఛ! ఛ! వెధవ...వెదర్!' అన్నాడు సారధి చిరాగ్గా.

ప్రక్కనే మరో మంచం మీాద పడుకొన్న ఈశ్వరరావుకి కోపం వచ్చిందా మాటకి. ఆ మాట అన్నది ఇంకోళ్ళెవరయినా అయితే ఏం చేసినా చేసేవాడు. కాని సారధవటం మూాలాన ఏమీా చేయలేకపోయాడు. నిండా దుప్పటి కప్పుకొంటూ '...నాకు...ఇలా వుంటేనే చాలా బాగా వుంటుంది' అన్నాడు స్వగతంగా.

'ఏడ్చావ్ !' అందామనుకొని మౌనంగా వూరుకొండిపోయాడు సారధి. ఈశ్వర్రావు తనకి బాగా తెలుసు. తనేది మాట్లాడినా ఖచ్చితంగా దానిని వ్యతిరేకిస్తాడు వాడు. 'మనవున్నది ఇండియాలో' అని సారధంటే 'కాదు' అని ఖచ్చితంగా చెప్పేసి, పైగా ఋజూ చెయ్యడానికి ప్రయత్నిస్తాడు. అంచేతే వాడంటే సారధి క్కోపం. కానీ అంచేతే వాడంటే ఇష్టం కూడా. ఎందుకంటే ప్రస్తుతం వాడు తనని వ్యతిరేకించే విషయాలన్నీ తనకీ ఒహప్పుడు ఇష్టవే! ఉదాహరణకి ఇలాంటి వెదరంటే తనకెంతో ఇష్టవని తనే బోలెడుసార్లు చంద్రికతో అన్నాడు. నిజవేనంది చంద్రిక. తనకీ ఉల్లాసంగా ఎంతో బావుంటుందట.

భోజనానికి మెస్ గంట మ్రోగింది.

ఇద్దరూ లేచి డైనింగ్ హాల్‌వేపు నడిచేరు.

'శ్రీ శ్రీ శ్రీ వంటాధి వంట, వంట మార్తాండ, వంటయ్యరు ప్రవేశం హో!' అంటూ కంచాలు మ్రోగించేరు కుర్రాళ్లు. వంట అయ్యరు నవ్వుతూ కూరల గుత్తి చేతో పట్టుకొని లోనికి ప్రవేశించాడు.

ఆహాహా! అయ్యరు నడుస్తోంటే ట్విస్ట్

చేసినట్లుంటుందిరా!' అన్నాడు ఈశ్వరరావు.

అందరూ ఘొల్లున నవ్వేసి, రాకన్‌రోల్ మ్యూజిక్ కొట్టటం మొదలెట్టేరు. అయ్యరు మొఖం చిట్లించుకొని లోనికి వెళ్లిపోయేడు.

భోజనం ముగించి రూమ్‌కి చేరుకున్నారు ఇద్దరూ.

గాలికి తోడు ఇప్పుడు వర్షం కూడా మొదలయింది.

వర్షం చూడగానే ఉసూరుమంటూ కుర్చీలో కూలబడిపోయాడు సారథి.

ఈశ్వర్రావు తన మంచంమీద పడుకొని శకుంతల వ్రాసిన ఉత్తరం ఇరవయ్యోసారి చదువుకొంటున్నాడు. సారథికి బోలెడుసార్లు చెప్పాడతను శకుంతలని తను గాఢంగా ప్రేమిస్తున్నాట్ట! అయితే వాళ్లు గొప్ప వాళ్లట. వాళ్లనాన్నకి బీదాళ్లంటే అసహ్యంట. అయినా భయపడాల్సినపని లేదన్నాడు ఈశ్వర్రావు. ఆ అమ్మాయి తనని తప్పితే మరొహర్ని చేసుకోనని వట్టేసి చెప్పిందట. తనూ శకుంతలా పరస్పరం చూసుకోకుండా ఓ వారంరోజులు కూడా ఉండలేరుట. అంచేతే కాబోలు వాడు ప్రతి శనివారం వాళ్లూరు చెక్కేసి సోమవారం వస్తూంటాడు. అయినాగాని కాలేజీలో ప్రతికుర్రాడికీ తలొక్క హీరోయినుండటం పరిపాటి. ప్రేమభాగోతం నడపని (ఫెయిలో పాస్సో ఏదోటి) కుర్రాళ్లు చాలాతక్కువ.

గాలి అతితీవ్రంగా వీచింది. హాస్టలు కెదురుగావున్న నేరేడుచెట్టు ఫెళఫెళ మంటూ కూలిపోయింది. దానివ్రేళ్లు భయంకరంగా పైకిలేచి నుంచున్నాయి.

'ఛీ! ఈ దరిద్రపువాన ఇక తగ్గేట్లు లేదు. చంద్రిక పాపం తనకోసం ఎదురు చూస్తూంటుంది. నాలుగురోజుల్నుంచీ చెబుతోంది. ఈ ఆదివారం ఇద్దరూ కొత్తగా రిలీజయే ఇంగ్లీషు పిక్చరుకి పోదామని. బోలెడు డిజప్పాయింట్‌మెంట్. చంద్రికతో పిక్చరు చూడాలంటే తనకి ఎంతో ఇష్టం. అలాంటి పిల్ల తన ప్రక్క నున్నందుకు అందరూ తనని ఈర్ష్యగా చూస్తుంటే తనకి చచ్చేంత సంతోషం. ఎవరెలా ఏడ్చినా తమిద్దరినీ చూచి సరస్వతి ఏడిచెయ్యాలని తనకెంతగానో అభిలాష. అసలు తను చంద్రికతో పరిచయం పెంచుకొన్నదే అందుకోసం. అంతేగాని సరస్వతికంటె చంద్రిక అందగత్తేమీ కాదు. అంత అందం లేదు కూడానూ.

'ఒరేయ్! శకుంతల ఎవరికీ తెలీకుండా రిజిష్టర్ మారేజి చేసుకొందామని వ్రాసిందిరా!

కాని ఏలాగ్గురూ? ఆ కోపంతో ఆ అమ్మాయిని వాళ్లనాన్న బయటిగ్గెంటేస్తే...ఇక నేను చదువుమానేసి ఉద్యోగంకోసం వెదకాలి......ఏం చెయ్యాల్రా?' అడిగాడు ఈశ్వర్రావు.

అతని చేతిలోని ఉత్తరం వారం రోజుల క్రితం వచ్చిందతనికి. రోజూ ఇదే ప్రశ్న సారథి నడుగుతున్నాడు.

'అంత తొందరేమోయ్ ఆ పిల్లకి! చదువయ్యేవరకూ ఆగమను!' అని జవాబిస్తూనే వున్నాడు సారథి. కాని ఇప్పుడు సారథి జవాబిచ్చే స్థితిలోలేడు. చిరాగ్గా ఈశ్వర్రావు వంక చూశాడు.

అయితే ఈశ్వర్రావీ లోకంలో లేడు. మళ్లీవుత్తరం చదువుకోడం మొదలెట్టేడు మొదట్నుంచీ!

టెన్నిస్‌కోర్ట్ చుట్టూతావుండే తడికలన్నీ గాలిపటాల్లా ఎగురుతున్నయి పైన. కాంటీన్‌మీద రేకులుకూడా కాగితాల్లాగా రెపరెప కొట్టుకొంటున్నాయి గాలికి. ఈ కాలేజీ కమిటీవాళ్లు డబ్బంతా అలా తినెయ్యకపోతే మంచి కాంటీను కట్టించగూడదూ? బాయిస్‌కి గర్ల్సుకీ అందరికీ టిఫిన్ తీసుకోడానికి వకటే రూమ్. మొదటగా పి.యు.సి. చదువుతోన్నపుడు తనకి సరస్వతి కాంటీన్‌లోనేకదా కలిసిందీ!

సరస్వతి మామయ్య కూతురు. తన ఈడుదే! అయితే సరస్వతంటే ఎంచేతో అయిష్టం తనకి. ఎంచేతో తనకే తెలీదు. సరస్వతికి బోలెడహంకారం అని సారథభిప్రాయం. సరస్వతిగ్గూడా సారథంటే వళ్ళుమంట. ఎంచేతో ఆ అమ్మాయికీ తెలీదు. ఇద్దరూ అలా వుంటానికి ఒక్కటే కారణం వూహించాల్సొస్తూంది. సారథి చిన్నప్పుడు అతని మావయ్యవాళ్లుగూడా సారథింట్లోనే ఓ రెండేళ్లపాటు ఉన్నారు. సారథీ, అతనికంటె ఓ సంవత్సరం చిన్నదయినా, సరస్వతీయిద్దరూ సూరయ్య బళ్లో నాలుగోక్లాసు చదువుతూండేవారు.

ఇంట్లో అందరూ వాళ్లిద్దరినీ 'మొగుడూ పెళ్లాం' అని గేలి చేస్తుంటే అనోలా ఉండేది సారథికి. ఇంతవరకూ ఫరవాలేదు. కాని ఓ రోజు ఈ సంగతి సారథి కోసం వచ్చిన అతని క్లాసు కుర్రాడొహతను వినేసి స్కూలంతా చెప్పిపారేశాడు. అంతే! దాంతో మర్నాడు సారథీ, సరస్వతీ బడికెళ్లేసరికి కుర్రాళ్లందరూ 'మొగుడు పెళ్లాం' అంటూ కేకలేసేశారు. ఆ వేళనుంచే ఇద్దరూ కలసి బడికెళ్ళడం మానేశారు. కొన్ని రోజులకి ఇద్దరూ మరొహరు చూస్తుండగా మాట్లాడ్డమే మానేశారు. ఇంకొన్ని రోజులకి అసలు మాట్లాడ్డమే మానేశారు. అసలు సరస్వతంటేనే ఓ విధమయిన వ్యతిరేకభావం ఏర్పడిపోయిందతనిలో. 'పాడు సరస్వతి మూలానే కదా' తననందరూ ఆటలు పట్టిస్తున్నారు అని ఉడికిపోయేవాడు తను. 'పాడు సారథి' మూలానే కదా తననందరూ 'పెళ్లాం' అని అసహ్యంగా పిలుస్తున్నారు' అని మండి పడేది సరస్వతి. లేత వయసులోని ఆ ఊహాలు పెద్దయేసరికి పట్టుదలలుగా మారినయి. ఇద్దరూ ఫస్ట్‌ఫారం చదువుతోండగా సారథి వాళ్ళ నాన్నకి ఓ పల్లెటూరారు ట్రాన్స్‌ఫర్ అయింది. సరస్వతినుంచీ దూరమవుతోన్నందుకు ఎంతో సంతోషించాడు సారథి. 'హయ్! ఎంచక్కా! ఇక బళ్లో నన్నెవరూ ఏమీ అనరు' అనుకొని మురిసిపోయింది సరస్వతి. తిరిగి వాళ్ళు కలుసుకోడం సారథి వాళ్ల మావయ్యగారి వూళ్లో కాలేజీలో జాయినయినప్పుడే. ఈలోపల ఒకాటి రెండు ఏవో పెళ్ళిళ్ళ సందర్భంలో కలుసుకొన్నారు గానీ, సారథివుంటే సరస్వతీ, ఆమె వుండే చోట సారథి కనిపించేవాళ్లు కాదు,

పి.యు.సి.లో చేరేప్పుడు తమఇంట్లో వుండి చదువుకొమ్మని మావయ్య బలవంతం చేసేడుగాని సారథి ససేమిరా వప్పుకోలేదు. ఇంకా బలవంతంచేస్తే అస్సలు చదువే మానేసి వెళ్లిపోతానన్నాడు.

'బ్రతికాంరా నాయినా' అని హాయిగా గాలి పీల్చుకొంది. సరస్వతి అతని నిర్ణయానికి, ముందన్నుగా అతగాడు తమ ఇంట్లో వుండి చదువుకోడానికి వప్పుకొంటాడేమో అని భయపడింది. తన స్నేహితురాళ్లందరూ అసలే మహాగడుగ్గాయిలు. కాస్త అనుమానం తగిలేచాలు ఏడిపించి ఛంపేస్తూంటారు.

పి.యు.సి.లో మొదటిరోజు సారథిని తన క్లాసులో చూసి మూతి బిగించుకొందామె. సరస్వతినిచూసి ఆమెవెనుక తను కూర్చున్న బెంచీ వదిలేసి మరోమూలకు పోయి కూర్చున్నాడు సారథి. ఆమె ఫలానా అనిగాని, అతను ఫలానా అనిగాని వాళ్లిద్దరూ తన స్నేహితుల కెవ్వరికీ తెలియనీయలేదు. ఎప్పుడయినా ఏదయినా పనిమీద మావయ్యగారింటికెళ్లాల్సొస్తే, వీలయినంతవరకూ సరస్వతి ఇంట్లోలేని సమయంచూసి వెళ్తుండేవాడతను. కాని ఓరోజు తండ్రి ఏదో అర్జెంటు విషయంమీద మావయ్యగారింటికి వెళ్లమని వ్రాస్తే అర్జంటుగానే వెళ్లాడు సారథి. ఆ రోజు ఆదివారం. వెళ్లేసరికి ఇంటిహాల్లో సరస్వతేకాక, ఆమె చెలికత్తెలు ఓ అరడజనుమంది పేకాడుతూ కనిపించేరు. వాళ్లందరినీచూసి వెనక్కుపోవాలో ముందుకెళ్లాలో తెలీక అలాగే ఓ నిమిషం ఖంగు తింటూ నుంచుండి పోయాడు. ఇలాంటి సమయంలో వచ్చినందుకు సరస్వతికి అతన్మీద బోలెడు కోపమొచ్చింది. తన ఫ్రెండ్సందరూ చూసేశారతన్ని 'అతగాడు నీకేమవుతాడు?' 'తెలుసనయినా చెప్పలేదేం?'

'ఏవిటీకథ!' అంటూ లక్ష ప్రశ్నలేసేస్తారు.

'నుంచుని కదలడేం? లోపలికో, బయటికో పోరాదూ?' అనుకొంటూ అతనివంక కొఅకొఅ చూసింది సరస్వతి.

ఇదంతా గమనిస్తున్న సరస్వతి ఫ్రెండ్

# మిమిక్రి

మైథిలి 'మ్యావ్' అంటూ అరచింది. ఉలిక్కిపడ్డాడు సారథి. అందరూ అతన్ని చూసి ఘొల్లున నవ్వేసేరు. సారథికి ఓహ్ కోపం వచ్చేసింది. ఇదంతా సరస్వతే తన్నేడిపించడానికి చేయిస్తోందని నమ్మేసేడు. చివాలున వెనక్కుతిరిగి వెళ్లిపోయాడు. అది మొదలు ఆమె నల్లరి పట్టించడానికి అవకాశంకోసరం ఎదురుచూస్తూనే వున్నాడు. చివరికతనికోరిక బి.యెస్సీ ఫస్టియర్‌లో తీరే అవకాశం లభించింది. కాలేజీలో 'కల్చరల్ వీక్' జరుగుతోంది. లలిత సంగీత పోటీల్లో సరస్వతి పేరుందని తెలిసిపోయిందతనికి. తన వెంబడితిరిగే సత్యం, రాధా, శంకరంలతో సహా ప్లాన్‌వేసి, ఆమె స్టేజిఎక్కి పాడటం మొదలెట్టేసరికి తప్పట్లు మొదలెట్టేరు.

'చాల్లే దిగు!' అంటూ ఘొల్లున అరచేశారు, గొడవ ఎక్కువయేసరికి సరస్వతి పాట మధ్యలో ఆపేసి చరచరా క్రిందకి దిగిపోయింది.

ఇంతగొడవ చేసినా 'సరస్వతి చాలా బాగా పాడుతుందే' అనుకొన్నది సారథి ఒక్కడే.

మర్నాడు కెమిస్ట్రీ లాబ్‌లో ఏదో ఎక్స్‌పెరిమెంట్ చేస్తోంటే అతని దగ్గరికి వచ్చి నిలబడింది సరస్వతి. కాని సారథి చాలా సేపటివరకూ ఆమెని గమనించనే లేదు.

'ఇదిగో! నిన్నే!' అంది కోపంగా.

వెనక్కు తిరిగి ఆమెను చూసి ఆశ్చర్యపోయాడు సారథి.

'ఏం? నిన్నెందుకు మా వాళ్లతో గొడవ చేయించావు?' అంది తీవ్రంగా.

'ఎందుకా? భలేదానివే! ఎందుకేమిటి నీకు తెలీదా?'

'నాకు తెలీడమేమిటి?' ఆమె పెదిమలు కోపంతో అదురుతున్నాయి.

మొదటిసారిగా ఆమె పెదవుల్లో ఏదో ఆకర్షణ వుందని గ్రహించాడు సారథి.

'సరే ముందు నన్నో ప్రశ్న అడగనీ! ఆ రోజు మా యింటి దగ్గర మా ఫ్రెండ్స్ అందరూ నన్నెందుకు వెక్కిరించారు?'

'హూ! నేనేం నీలా కావాలని గొడవ చేయించలేదు...ఆ మైథిలే చేసింది!' కొద్దిగ తగ్గిం దామె.

'హల్లో సరూ! ఇక్కడ ఏం ఎక్స్‌పెరిమెంట్ చేస్తున్నావ్ డియర్!' అంటూ వచ్చారు మైథిలీ, భవానీ ఇద్దరివంకా విచిత్రంగా చూస్తూ.

సారథి ఖంగారుగా వెనక్కి తిరిగేసరికి 'కాన్‌సెంట్రేటెడ్ యాసిడ్ బాటిలొ'హటి బల్లమీదనుంచి క్రిందపడి పగిలిపోయింది. యాసిడ్ అతని కాలిమీద కూడా పడింది.

'అబ్బా!' అన్నాడు సారథి బాధగా.

డిమాన్‌స్ట్రేటరు పరుగెత్తుకొంటూ వచ్చాడు.

'వాట్ హాపెన్డ్?'

సరస్వతీ, మైథిలీ భవానీ అక్కడినుంచీ వెళ్లిపోయారు.


'ఏమీ లేదండీ! బాటిల్ స్లిప్ అయింది!'

ఆ రోజంతా పాపం తన మూలానే అతని మీద యాసిడ్ చిలికిందని బోలెడు బాధ పడింది సరస్వతి.

ఉన్నట్లుండి సారథి ఇంటినుంచీ లెటరొచ్చిందతనికి.

'నీకూ, సరస్వతికీ మార్చిలో వివాహం చేద్దామనుకుంటున్నాం. ఎంతో వ్యవధి లేదు కాబట్టి నువ్వో నాలుగ్రోజు లిక్కడికి వచ్చి పోవల్సింది' అంటూ వ్రాశాడతని తండ్రి.

ఇది చదవగానే సారథికి వళ్లు మండిపోయింది. 'ఛీ! ఆ సరస్వతో తనకు పెళ్లా! దానికంత అహంకారం వుంది. ఎందుకు చేసుకోవాలి?' అనుకొన్నాడు. ఇదీ, ఇంకా బోలెడు తననుకొన్నదీ కలిపి తండ్రికి ఉత్తరం వ్రాశాడు.



ఆలాంటి ఆలోచనా పెట్టుకోవద్దన్నాడు. సారధి తండ్రి చాలా మంచివాడు. కొడుకు మాటకు అమెరికా ఎయిడంత గౌరవం ఇస్తాడు. అంచేతే సారధి నిర్ణయం సరస్వతి తండ్రికి తెలియజేశాడు. చివరలో 'ఎక్స్క్యూజ్ మి, ఐ కాన్ట్ హెల్ప్ ది సిట్యుయేషన్' అని చేర్చాడు. ఈ ఉత్తరం చూసి సరస్వతి తండ్రి అదిరిపడ్డాడు.

'హౌరా! అంతపనిరా!' అని మండిపోయాడు.

వర్షం తగ్గిపోయింది. గాలి కూడా తీవ్రత తగ్గించుకొంది. మరి కొద్దిసేపట్లోనే నీరెండ వచ్చేసింది. సారధి సంతోషంతో శ్వాస అరచేశాడు.

'వరేయ్ ఈశా!...గాలివాన పోయింది!' ఈశ్వర్రావు మామూలుగానే తన వ్యతిరేకత తెలియజేశాడు.

'ఏం పోలా!...మళ్ళీ దంచేస్తుందిప్పుడు వర్షం చూస్తూండు!'

టైము చూసుకొన్నాడు సారధి. మూడవుతోంది. 'ఫరవాలేదు. సినిమాకి టైముందింకా...' అనుకొని బట్టలేసుకొని రోడ్డు మీద కొచ్చేసి రిక్షా ఎక్కాడు.

చంద్రిక తనిక రాదనే అనుకొంటుంది. చంద్రిక భోగం వాళ్ళమ్మాయి. తనతోపాటు సెకండ్‌ఫారం చదివేప్పుడు, మాణిక్యాలరావు మాష్టారింటికి ట్యూషన్ కొస్తూండేది. ఇద్దరూ ఆయనింటి అరుగుమీద లాంతరు ముందు కూచొని కునికిపాట్లు పడుతూ చదువుతూండేవాళ్ళు. తనకి మరీ నిద్రెక్కువ. ఎక్కువ మాష్టారుగారు తన నెత్తిమీద మొట్టగానే కిసుక్కున నవ్వేది చంద్రిక. తనకా పిల్లని చూస్తే చచ్చేంత కోపం. సెకండ్‌ఫారం చదువుతూండగానే ఆఖర్లో వాళ్ళ నాన్న చనిపోవడంచేత అసలు వూరే వదిలేసి వెళ్ళిపోయారు. ఇన్నేళ్ళకి తను టౌను కొచ్చిన తరువాత తిరిగి కనిపించింది చంద్రిక. తనోరోజు దుర్గామహల్ దగ్గర ఓ సందులోనుంచి పోతూంటే హఠాత్తుగా వర్షం కురవడం మొదలెట్టింది. తన వెంటనే ప్రక్కనున్న ఓ పెంకుటింటి వసారాలోకెళ్ళి నుంచున్నాడు. మరో నిమిషంలోనే తలుపు 'ఛజేల్' మని తెరుచుకొంది. చంద్రిక నైలాన్ చీరలో బయటికొచ్చింది. తనామెని వెంటనే గుర్తు పట్టేశాడు. బుగ్గమీద అందమయిన ఆ పుట్టుమచ్చే గుర్తు:

'ఏయ్ చంద్రీ! ఇక్కడున్నారా మీరు?' అంటూ ఆశ్చర్యంగా అడిగేడు తను.

మరుక్షణంలోనే తనని గుర్తించేసింది చంద్రిక.

'హారి! నువ్వా! ఛంపేశావ్ పో! ఎక్కడా? ...ఏం కథా!......పదలోపలికి!' అంటూ లోపలికి నడిచింది.

ఇద్దరూ గతించిన రోజులు గురించి కొద్దిగా మాట్లాడుకొన్నారు.

ఇంతలో మరో అందమయిన అమ్మాయి ఇద్దరికీ కాఫీ తీసుకొచ్చి ఇచ్చింది.

'ఎవరిమె?' అడిగాడు సారధి.

'ఏం? కావాలా?' అంది చంద్రిక నవ్వుతూ. ఆ పిల్లకూడా నవ్వుకొంది.

'ఛ! అసహ్యంగా మాట్లాడకు....' ఉక్కిరి బిక్కిరయ్యాడు తను.

'ఇందులో అసహ్యమేముంది! ఈ అమ్మాయి అందుకేవుంది. ఇంకా ఆ ప్రక్కగదిలోని బోలెడుమంది అమ్మాయిలుకూడా అందుకే వున్నారు. వీళ్ళందరినీ ఇప్పుడు మా 'మదర్' మైంటెయిన్ చేస్తోంది...'

'నీ చదువేమయింది?...'

'ఏమవుతుంది? ఇంకా చదువుతూనే వున్నాను కాని మ్యాట్రిక్ వెళ్ళ బుద్ధి కాదు. అంచేతే యస్సెల్సీ రెండుసార్లు తప్పాను. రాజాక్కూడా నేనంటే అందుకే కోపం.'

'రాజా ఎవరు?'

'నీకు తెలీదులే! పెద్దపెద్ద యాక్టర్లతో స్నేహమంట. నన్నూ ఎప్పుడో సినిమాల్లో చేర్పించేస్తానన్నాడు...'

తనకి రాజా పద్ధతేం నచ్చలేదు. ఆ కుర్రాడితో చంద్రిక చనువుకూడా నచ్చలేదు. అది మొదలు అప్పుడప్పుడూ చంద్రికను కలుసుకొంటూండేవాడు. కావాలని ఒకాటి రెండుసార్లు సరస్వతి ఇంటిముందునుంచీ చంద్రికతో నడిచి వెళ్ళాడు. చంద్రికలాంటి అందమయిన అమ్మాయిని తనప్రక్కన చూసి సరస్వతి పొగరణిగిపోయివుంటుంది.

'ఇక్కడే! ఆపెయ్ రిక్షా!'

రిక్షావాడికి డబ్బులిచ్చి ఇంట్లోకి నడిచాడతను. ఓ అమ్మాయి జాకెట్ వేసుకొంటూ బయటికి వచ్చింది.

'ఏం గురూ! మీ చంద్రికలేదు. రాజా వచ్చి సినిమాల్లో చేర్పిస్తానని మద్రాస్ తీసుకుపోయాడు. మీకు చెప్పలేదేంటి?' నవ్వుతూ అడిగింది.

ఆమెధోరణి, ఆమె చెప్పిన వార్తకన్నా బోలెడసహ్యం అనిపించింది సారధికి.

వెంటనే చివాలున వెనక్కి తిరిగాడు.

వచ్చేస్తుంటే కిటికీలోనుంచి మరో అమ్మాయి పాడుతోంది.

'ఓ బాటసారి! శోకించకాయూ, ....' తరువాత ఘొల్లున నవ్వులు వినబడినయి.

రూము కొచ్చేసరికి అక్కడి దృశ్యం అతణ్ణి చకితుణ్ణి చేసింది.

ఈశ్వర్రావు ఓ ఉత్తరం చేతో పట్టుకొని విచారంగా కూర్చుని వున్నాడు. చెంపల మీద కన్నీటిచారలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.'

'ఏయ్! ఏమయిందిరా! కొంపమునిగిపోయినట్లు విచారంగా కూర్చున్నావ్?' అడిగాడు సారధి.

వాడేం మాట్లాడలేదు. మౌనంగా ఉత్తరం సారధి చేతికిచ్చాడు. చదివాడు సారధి.

'అన్నాయ్' ఎలా వ్రాయాలో తెలీడంలేదు. శకుంతలకి ఎవరితోనో మొన్న పెళ్ళి అయిపోయింది. పెళ్ళికి నేనూ వెళ్ళాను. పీటల మీద ఆమె చెక్కిళ్ళమీద కన్నీటి చారలు బహుశా నేనొక్కదాన్నే చూచానుకొంటా —స్పష్టంగా కన్పించినయి. నీగురించి భయపడి అకస్మాత్తుగా, రహస్యంగా వివాహం జరిపించారు వాళ్ళు. నిన్ను ఓదార్చగలిగేంత వయసు నాకులేదు. కాని ఒక్క సంగతి. గతించిన దాన్నిగురించి, ఎప్పుడయినా జ్ఞప్తికి తెచ్చుకోడం తప్పిస్తే మనం చేయగలిగేదేమీ వుండదు. మీ రూమ్మేటు సారధిగా రెలావున్నారు? జవాబు వ్రాయి! నీ చెల్లాయ్ భారతి!

సారధి నిస్పృహయంగా అతనివంక చూస్తూండి పోయాడు.

తరువాత రెండ్రోజులవరకూ ఈశ్వర్రావు మామూలు మనిషి కాలేక పోయాడు.

ఆ వారమంతా సరస్వతి కాలేజీకి రాకపోవడం గమనించాడు సారధి.

'పోనీ! రాపోతే మధ్యాన్నాకేం? అవి

కూడా అనుకొన్నాడు. ఆ రోజు సారథి ప్రిన్సిపాల్ రూమ్ ప్రక్కనుంచి పోతూంటే లెటర్‌బాక్స్ దగ్గర నలుగురు కుర్రాళ్లు గుమికూడి ఓ ఇన్‌లాండ్ లెటరు పట్టుకొని చదువుతున్నారు.

'ఒరేయ్...సారథి!' అంటూ ఓ కుర్రాడు సారథిని చూపించేసరికి, అందరూ ఆ లెటరు అక్కడే పడేసి వడివడిగా వెళ్లిపోయారు.

సారథి ఆశ్చర్యంగా ఆ లెటరు తీసి చూశాడు అడ్రసు తనదే. ఎవరో విప్పినట్లున్నారు. అందరూ చదువుకొని ఆనందిస్తున్నారు.

'సారథీ! నా విషయంలో ఇంత కఠినంగా వుండి పోతావని నే నెప్పుడూ అనుకోలేదు. నాకు నీమీద ఎటువంటి కోపంలేదు. నేను నిన్ను ప్రేమించినంతగా, బహుశా నన్ను కూడా ప్రేమించుకోలేదు. నువ్వూ నాలాగే పట్టుదలకోసం అలా వున్నాననుకొన్నాను. కాని మన వివాహానికి తిరస్కరించావని తెలిసిన తర్వాత అనిపించింది. 'నేనంటే నిజంగానే నీకిష్టంలేదేమో'నని నాన్న, నీ మీద కోపంతో మరో పెళ్ళి చేస్తున్నాడు నాకు. అవును బావా! ఇది ఒక రకంగా నాకు రెండో పెళ్లే. ఇంతకంటే ఇంకేం వ్రాయను. కనీసం ఒక్కసారి నా వివాహం జరిగేలోపల కనబడతావు కదూ! నీ కోసం ఎదురు చూసే......

నీ, సరు!

ఆ రాత్రి సారథికి నిద్ర పట్టలేదు. మనసంతా వికలమయిపోయింది. సరస్వతి నుంచి ఇటువంటి వాక్యాలకోసమే చూస్తున్నాడు తను. పిచ్చిది! తనకు మాత్రం సరస్వతికంటె ఈ ప్రపంచంలో ఎక్కువ ఏముంది. పాపం! బాగా భయపడిపోయింది. తను కోపంలో అలా వ్రాశాడు గానీ నిజంగా తనని వదులుకొంటాననే అనుకొంది గాబోలు. తెల్లారుజామున కొద్దిగా నిద్ర పట్టింది సారథికి. లేచేప్పటికి టైము వదయిపోయింది. ఈశ్వర్రావు అప్పటికే కాలేజికి వెళ్లిపోయినట్లున్నాడు. త్వరగా తెములుకొని క్లాసువేపు నడిచాడు సారథి. అయితే విద్యార్థు లెవ్వరూ క్లాసుల్లో లేరు. గుంపులు గుంపులుగా నుంచొని ఏదో మాట్లాడుకొంటున్నారు. సారథిని చూడగానే ఈశ్వర్రావు పరుగెత్తుకొచ్చాడు.

'ఈ సంగతి తెలుసా! మన క్లాసు సరసా ఆత్మహత్య చేసుకొంది...!' అమ్మాయి సరస్వతి లేదూ సూసైడ్ చేసుకొందిట. ఇష్టంలేని మారేజ్జ య్యేటోయా డట వాళ్ళ ఫాదరు. ఓ గంటకి ముహూర్తం

సారథి అలాగే నుంచుండిపోయాడు. అతని కళ్ళముందు ఏమీ కన్పించటంలేదు. ●


మీ చర్మ సౌందర్యమునకు...




నిర్మల
ఆయుర్వేదిక్ సోప్పు
వాడండి
Mfrs: NIRMALA CHEMICALS, COCHIN-2.
Agents: M/S PRAGATI AGENCIES, VIJAYAWADA-1. (Phone: 5486)



కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి
"మేల్ మాయిల్ మందు"
నల్లరంగు, యెర్రరంగు పొడలు, దద్దులు, గజ్జి, మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు వినుగు పుట్టించు రణములు మొదలగ
దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి
వివరములకు
సిద్ధ డాక్టర్ కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
5/22, మేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.

వేసవికాలం వచ్చినదని భయమా?
అవసరం లేదు — అశోకా శాండల్ వుడ్ పేస్ - టాల్కు & అల్బర్బస్ పౌడర్సు క్రమముగా వుపయోగించిన, వేసవి తాపమే తెలియదు. చెమట గుల్లలు, చర్మము మంటలు వగైరాలను నివారించి, శరీరమును చల్లగాను, మృదువుగాను వుంచును.



ఉదయం స్నానానంతరం అశోకా శాండల్‌వుడ్ అల్బర్బస్ పౌడర్ శరీరమంతా చల్లుకొనినచో, దినమంతా చల్లగా, హాయిగా వుండవచ్చును.
అశోకా శాండల్‌వుడ్ పౌడర్సు వేసవికి మేలైనవి.

విజయ కెమికల్సు, మద్రాసు-7.